వేదవ్యాస విద్యావిజ్ఞాన వారధి ప్రత్యేక సంచిక

# విజ్ఞానదీపిక


**VEDAVYASA VIDYA VIJNANA VARADHI**

(Regd. under Societies Act No. 223/2008)

Regd. Off. F5, 7, Hyderabad - 500 029.

Ph: 040 - 66662727, 23232661

www.vidyavaradhi.org, email : vedavyasa2009@gmail.com



**Prof.I.V.Chalapati Rao**
**Editor, TRIVENI**
Registrar. Central Institute of English
and Foreign Languages (Retd.)
Chairman. Forum for Higher Education

Flat No.207, Sumanjali Apartments
Street No.2. Gandhinagar.
Hyderabad-500 080.
Ph.040-27664682

Dear Sri RS Lakshman

I extend a hearty welcome to 'Vijnana Deepika' a souvenir done by Vedavysa Vidya Vijnana Varadhi, whose members are interested in promoting intellectual values, social welfare, by organising events at regular intervals and awarding scholorships to the students whose parents are financially challenged.

Swamy Vivekananda Visulaised a balanced development of India with a synthesis of science and Technology of America and ethical and spritual values of India.

In vedik times there were no sanyasins. Our maharshis were married persons with wives and children. Atri, Gautama, Vasishta, Bharadwaja, Jamadagni, Kapila, Agastya and Yagnavalkya were a few examples. Their time was divided between meditation teaching, running asrama schools and counselling. They were men of scientific temper investigating the truth about the origin of the universe, the miracle of birth, the mistery of death, the meaning of fate, the secret of happiness etc.

They did path breaking reasearch on vital matters including the science of the soul, physics as well as meta physics.

**I.V.Chalapathi Rao**



**V. Ramarao** (Ex.Governor) Sikkim

---

Dear Sri J.V. Rao Garu

I am pleased to convey my best wishes on the occassion of release of your souvenir entitled "VIJNANA DEEPIKA" on 31.03.2012 for the third year in sucession and followed by violin concert of kalaimamani A. Kanyakumari at Thygaraya gana sabha Chikadapally, Hyderabad. I am happy to note the services you are rendering to the poor meritorious students in enriching their lives. I wish the organisers all the sucess.

**V. Ramarao**
(Ex. Governor)



RUSHIPEETHAM

**SAMAVEDAM SHANMUKHA SARMA**
Founder Editor & Chairman

'శ్రీ వేదవ్యాస విద్యావిజ్ఞాన వారధి' – తన నామధేయంతోనే ఉత్తమ ప్రమాణాలను చాటుతున్నది.

భారతీయ ప్రాచీన విద్యలకు ఆదిగురువైన వేదవ్యాసుని పేరుతో విద్యావిజ్ఞాన వ్యాప్తికై అంకితభావంతో కృషిచేస్తున్న సంస్థ ఇది. దీనిద్వారా – సంస్కారసంపన్నులైన విద్యావంతులు కలసి, విద్యార్థుల విద్యాధ్యయనానికి అవకాశాలను, ఆధారాలను బహుముఖాలుగా ఏర్పరచి సమాజసేవారంగంలో సమున్నతంగా భాసిస్తున్నారు.

అయితే – ఈ సహాయుల ద్వారా విద్యార్జన చేస్తున్న విద్యార్థులు దీనితోపాటు ఒక బాధ్యతను స్వీకరిస్తున్నామని గుర్తించాలి. తాముకూడా విద్యావంతులై ఇటువంటి సంస్థల ద్వారా, మరెంతో మందికి సాయపడే కర్తవ్యాన్ని నెరవేర్చాలి. ఇదే బాధ్యత – కృతజ్ఞత. దీనిని ఈ విద్యార్థులందరు ఆచరించాలని ఆశిస్తూ, విశ్వసిస్తూ, విద్యాధిదేవత సరస్వతీ కటాక్షాలు వీరికి లభించాలని ఆశీర్వదిస్తున్నాను.

ప్రత్యేక సంచిక 'విద్యాదీపిక' విజ్ఞాన కాంతుల్ని వెలార్చే సారస్వత ప్రకాశం. ఈ సంస్థ నిర్వహిస్తున్న అద్భుత కార్యక్రమాలలో ప్రత్యక్షంగా పాల్గొనే అవకాశం, అన్యకార్యభారంచేత, అందుకోలేనందుకు చింతిస్తూ – ఈ మహోద్యమదీక్షల అన్నివిధాలా నేను కలిసి ఉన్నానని స్నేహ పూర్వకంగా విన్నవిస్తూ, ఇందులోని పెద్దలందరికీ నమస్సులర్పిస్తూ.

సవినయంగా

**సామవేదం షణ్ముఖశర్మ**

"Sri Lalitha Dhamam" Plot No. 299,Phase I, Saket Colony, kapra, ECIL P.O,Hyderabad-500 062
Ph: 27132550



**PARIPOORANANDA SARASWATHI**
**SREEPEETHAM**
Pithapuram Road, Ramanayyapeta,
Kakinada - 533 005, Andhrapradesh
Phone: 91-884-2348111, 91-884-235811
www. sreepeetham.in

***“నషింజ్ఞానేన సదృశం పవిత్ర మిషవిద్వత్”***
***అన్నదాన సమం నాస్తి విద్యాదానం తతోద్రికం ।***
***అన్నేన క్షణికాతృప్తిః యావజ్జీవంతువిద్యయా ॥***

ఈ లోకంలో (క్షుద్బాధ) ఆకలితో అలమటించేవారికి అన్నదానం చేస్తే మహాపుణ్యం. వ్యక్తి యొక్క ఆకలిని తీర్చగలిగే కార్యాన్ని కూడా యజ్ఞమంటుంది శాస్త్రవాక్యం: అయితే, ఆకలి తీరిన వ్యక్తికి మరలా ఆకలి కలగడం సహజం. ఇలా జీవితకాలం అన్నం పెడుతూనే ఉండాలి. ఇది ఓ యజ్ఞమైతే, విద్యాదానం సర్వశ్రేష్ఠమైన యజ్ఞమని శాస్త్రాలు ఘోషిస్తున్నాయి. ఎందుకనగా! ఒక్కసారి విద్యను పొందితే అది పరిపూర్ణతను చేకూరుస్తుంది. అట్టివ్యక్తి విద్యావంతుడై లోకానికి విద్యను అందించగలుగుతాడు. అందుకే ఇది జ్ఞాన యజ్ఞం అన్నారు. ఇదే సర్వశ్రేష్ఠమైన యజ్ఞంగా శాస్త్రాలు ఉద్బోధించాయి. ‘నహిజ్ఞానేన సదృశం పవిత్ర మిషవిద్యతే’ జ్ఞానం కన్నా అత్యున్నతమైనది వేరే ఏదీ లేదు. అట్టి జ్ఞానాన్ని అనుగ్రహించే విద్యాదానాన్ని అందిస్తున్నటువంటి వేదవ్యాస విద్యా విజ్ఞాన వారధి వారి ఈ కార్యం ఓ యజ్ఞమే. ఈ పీఠం మంగళాశీస్సులతో ఇది మరింత వృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నాము.

**పరిపూర్ణానంద సరస్వతి**

# Profile

## COMMITTEE MEMBERS

| | | |
|---|---|---|
| President | **C S Rao** IAS [Retd] | 9848126076 |
| Vice President | **L Raju Gollamudi** | 9348889765 |
| | **Manikya Prasad Gollamudi** | 9390100918 |
| Secretary | **R S Lakshman** | 9391007309 |
| Treasurer | **J Veerabhadra Rao** | 9848335519 |
| Member | **I Jaya Lakshmi** | 9959629382 |
| Member | **K Narasimha Murthy** | 9848044432 |
| Member | **Lalitha Gollamudi** | 9848072572 |
| Member | **R Radhika** | 9392007309 |

New Delhi contact **Ms Saraswathi** 09818737839 saras_jva@yahoo.co.in

USA contact **Lakshmi Parige** 4029 Carraci Lane, Sanjoseca 95135. Ph : 408-532-9830[Home]

Bankers

**Andhra Bank**(Hyderguda)

**IDBI** (Basheerbagh)

HYDERABAD

Auditors

**JAWAHAR AND ASSOCIATES**

Chartered Accountants

C-5, Skylark Apartments, 3-6-309, Basheerbagh, Hyderabad - 500 029.

# ORGANISATION ACTIVITIES

Vedavyasa Vidya Vijnana Varadhi is a non governmental secular organisation established with the intention of providing financial support and assistance to deserving persons in various fields.

To achieve its objective the organisation started its mission with the development of a corpus fund to help deserving meritorious poor students pursuing classes from primary to post graduation stdies.

In this direction we have organised discourses, music concerts and dance ballets. In the last 4 years we have conducted discourse on Guru Shishya Sambandham by Mallapragada Sreemannarayana Murthy garu, Music concerts by Sri Garimella Balakrishna Prasad, Malladi Suribabu garu & Malladi brothers, dance ballet by Sri Ajay Kumar, flute recital by shashank, voilin recital by Kumaresh and Ganesh, vocal recital of priya sisters (chennai).

We have received good applause and support at each and every event. Contributions have come by way of donations, sponsorships and advertisements in the souvenirs to form part of the main corpus. Also Individual endowments have been instituted to award scholarships by Kunapalli family in the name of Late IAS Officers Sri K.V.S.Suryanarayana garu. Similarly Renduchintala family contributed two endowments by name ‘‘Renduchintala Viswanath endowment award and Renduchintala Lakshmayya centenary endowment award’’. We request generous contributions from individuals and corporates to create such endowments to enable the organisation to extend its reach.

The organisation has so far awarded financial assistance to about 90 students. Some applicants have been considered for full financial assistance till they complete their respective professional course because of their excellence in academic record. This year is a more satisfying year as we could identify really highly meritorious but poor students taking admissions into IIT's, NIITS, front line Medical and Engineering colleges in the state of Andhra Pradesh.

Many applications are pouring in for financial assistance and we appeal to all patrons to come forward and strengthen the roots of the organisation by contributing their might. It is in this direction we are organising violin consert of the famous Kalaimamani A. Kanyakuari. We thank one and all for the positive contributions and help in achieving the goals of the organisation and expect the continued support for the cause.

Sarvejanah sukhinobavanthu

# విషయసూచిక


| | | |
|---|---|---|
| లలిత మర్యాద | – వి. యస్. ఆర్. మూర్తి | *11* |
| విద్యకు తొలిపూజ | – సామవేదం షణ్ముఖశర్మ | *13* |
| సమాజంలో మార్పు–సంస్కృతి పరిరక్షణ | – కె. అరవిందరావు IPS (Retd) | 15 |
| శ్రీ మాత్రే నమః | – డా ॥ అక్కిరాజు సుందర రామకృష్ణ, పి. హెచ్. డి. | 19 |
| శ్వేతాశ్వతరోపనిషత్తు | – శ్రీ సన్నిధానం సుదర్శనశర్మ | 21 |
| మహాభారతంలో మరువకూడని రెండు మాటలు | – డా॥ అప్పజోడు వెంకటసుబ్బయ్య | *23* |
| Good Health with out Medicines | - *Vijay K.Bansal* | *25* |
| Glimpses of Education in Ancient India | - *Prof.I.V. Chalapati Rao* | *30* |

# ముందుమాట

విద్యావ్యాప్తికోసం మనం నాలుగేళ్ల కిందట వేదవ్యాస విద్యావిజ్ఞాన వారధి ఏర్పాటు చేసుకున్నాం. ప్రథమ వార్షికోత్సవ సందర్భంగా 'జ్ఞానదీపిక' ద్వితీయ వార్షికోత్సవ సందర్భంగా 'నాదదీపిక' అని ప్రత్యేక సంచికలను ప్రచురించాం. ఈ సంవత్సరం 'విజ్ఞానదీపిక' అనే ప్రత్యేక సంచికను ప్రచురిస్తున్నాం.

మన ఆశయ సాధనకోసం నెలకొల్పిన 'వేదవ్యాస విద్యావిజ్ఞాన వారధి' మన లక్ష్యాలకు అనుగుణంగా త్వరిత గతిని దినదినాభివృద్ధి చెందుతూ అందరి మన్ననలను అందుకొని నిర్దేశించిన లక్ష్యాలను, గమ్యాలను చేరుకోవడం చాలా ముదావహం. ఒక అకుంఠిత దీక్షతో, ఒక తపనతో లక్ష్యాన్ని సాధించాలనుకోవడం, దానికి అందరి సహాయసహకారాలు తగిన సమయంలో మా సంస్థకు లభించడం చాలా అదృష్టంగా భావిస్తున్నాం. మున్ముందు అందరి సహాయసహకారాలు తీసుకొని ఈ మంచి సేవను సమాజానికి అందించడానికి మేము అహర్నిశలు శ్రమపడతాం.

పోటీ ప్రపంచంలో యువత తమ స్థానాన్ని ఏర్పరచుకునే ప్రయత్నంలో యాంత్రిక జీవనంలోకి నెట్టబడుతున్నారు. పూర్తిగా భౌతిక ప్రయోజనాల వెంటబడుతున్నారు. సమాజంలో జరుగుతున్న విషయాలకు స్పందనను కోల్పోతున్నారు. ప్రాచీన సాహిత్యంపట్ల అభిరుచిని కోల్పోతున్నారు. తల్లిదండ్రులు ముఖ్యంగా గమనించవలసిన విషయం ఇది. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు విద్యను అభ్యసించడమే కాకుండా లౌకిక జ్ఞానాన్ని కూడా సంపాదించవలసిన ఆవశ్యకత ఉంది. విద్య విజ్ఞానాన్ని సమకూరిస్తే, బాహ్య ప్రపంచంతో సంబంధ బాంధవ్యాలను నెలకొల్పడం లౌకిక జ్ఞానం కల్పిస్తుంది. అందుకనే నేటి యువత కేవలం పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా ప్రాచీనకాలం నుండి మన పూర్వీకులు అందించిన అనుభవాలను వల్లెవేసుకుంటు ముందుకు సాగితే జీవితంలో మంచి సమతౌల్యంతో వారి జీవన విధానాన్ని విజయవంతంగా జరుపుకోవడానికి అవకాశం ఉంటుంది. ముఖ్యంగా నేడు జీవన విధానంలో మార్పు గురించి, ఒక్కక్షణం సింహావలోకనం చేస్తే, ప్రతివారు తమ ఆరోగ్యం గురించి రోజు కొద్దిపాటి సమయం తమకు తాము కేటాయించుకోవలసిన అవసరం స్పష్టంగా కనబడుతోంది. అందుకనే ఈ స్పృహ కల్పించడానికి ఈ సంచికకు 'విజ్ఞానదీపిక' అన్న పేరుపెట్టాం. ఆరోగ్యానికి సంబంధించి ఒక వ్యాసాన్ని ఆంగ్లంలో పొందుపరిచాం.

మా కోరికను మన్నించి వి.యస్.ఆర్.మూర్తిగారు, సామవేదం షణ్ముఖశర్మగారు, కె.అరవిందరావుగారు, డా॥ అక్కిరాజు సుందర రామకృష్ణగారు, సన్నిధానం సుదర్శనశర్మగారు, అప్పజోడు వెంకటసుబ్బయ్య గారు, విజయకృష్ణ బన్సల్‌గారు, ఐ.వి.చలపతిరావుగారు తమ రచనలందించి సంచికను సుసంపన్నం చేశారు. వీరందరికీ మా హార్దిక కృతజ్ఞతలు.

ఈ విజ్ఞానదీపికకు వాణిజ్య ప్రకటనలిచ్చి ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలు ఆర్థికంగా ఎంతో తోడ్పడ్డాయి. మన సంస్థ పురోగతికి తద్వారా విద్యాభివృద్ధికి తమ వంతు సేవలనందించాయి. ఈ సంస్థలన్నిటికి మేమెంతో ఋణపడి ఉన్నాం. విజ్ఞానదీపిక ప్రచురణలో ఎమెస్కోవారు మాకు అన్నివిధాలా సహకారాన్ని అందించిన ఆత్మీయులు. వారికి మా ప్రత్యేక కృతజ్ఞతలు.

తమ సందేశాలతో మాలో స్ఫూర్తిని నింపిన గౌరవనీయులు ఐ.వి.చలపతిరావుగారు, వి.రామారావుగారు, సామవేదం షణ్ముఖశర్మగారు, పరిపూర్ణానందసరస్వతి గార్లకు మా హృదయపూర్వక నమస్సులు.

ఈ సంచిక ప్రారంభ సందర్భంగా ఏర్పాటు చేసిన కలైమామణి ఎ.కన్యాకుమారి వారి వయోలిన్ కార్యక్రమాన్ని త్యాగరాయ గాన సభ ప్రాంగణంలో స్పాన్సర్ చేయడమే కాకుండా జులై 2011లో రవీంద్ర భారతిలో జరిగిన వార్షికోత్సవంలో మద్రాసుకు చెందిన ప్రియ సిస్టర్స్ గాత్ర సంగీతానికి కూడా స్పాన్సర్ చేసిన భారతి సిమెంట్ వారికి మా ప్రత్యేక కృతజ్ఞతలు.

మన ఈ సంస్థ నిరంతర పురోగతి చెందుతుందనీ దానికి మీ అందరి సహాయ సహకారాలు, భాగస్వామ్యం లభిస్తాయని ఆశిస్తూ మీ అందరికి నందననామ సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకుంటు వచ్చే సంవత్సరం ఈ విధంగానే మళ్లీ కలుసుకుందామని కోరుకుంటూ సెలవు తీసుకుందాం.

కార్యనిర్వాహక సంఘం

**వేదవ్యాస విద్యా విజ్ఞాన వారధి**

*with best compliments from*

# TARANI

A Society for the welfare of Brahmins

( Regd Under The society act, Regn. No: 675 of 2011)

॥ స్వావలంబనకు కరావలంబన ॥

( A Supporting Hand For Self Reliance )

"Tarani is an organisation with its main motto to lend economic support in terms of loan/subsidy to deserving Brahmins to take up economic acitvity for generating income for their sustenance and to empower them to stand on their own feet.

**Contact Details :** 7702 116633, 7702 446633

www. taranibrahmin.org/ e-mail: taranibrahmin@gmail.com

**Y.S. Rao,**
Secretary

*with best compliments from*

# SURYASRI

## PLYWOOD

***Stockist in***
***Plywood, Glasses, Fiber Glasses,***
***Value added Glasses, Acralic sheets***
***& Door beedings etc.,***

Prop: G.B. Murthy

**Address :**

4-2-23, R.P. Road, Secuendrabad - 03. Mo : 98498 14778

# లలిత మర్యాద

- వి. యస్. ఆర్. మూర్తి,
ఆధ్యాత్మిక శాస్త్రవేత్త

**చ**దువనివాడజ్ఞుండగు, చదివిన సదసద్వివేక చతురత కలుగున్;

చదువగవలయును జనులకు, చదివించెద ఆర్యులొద్ద చదువుము తండ్రి!

ఈ మాటలన్నది హిరణ్యకశిపుడు; తన కుమారుడైన ప్రహ్లాదుడితో! ఏ తండ్రైనా తన సంతానాన్ని చదివించాలని కోరుకుంటాడు. ఏ విద్యను అభ్యసించాలి?

లోకంలో సుఖంగా జీవించటానికి అవసరమైన చదువేనా? మానవజన్మ ఎత్తనందుకు, పాపభీతి, సంఘనీతి, దైవప్రీతి కలిగి ఉత్తమ మానవుడుగా జీవించటానికి అనువైన మార్గం సూచించే చదువునా?

లోకవిద్య భోగాన్ని, పారలౌకిక విద్య యోగాన్ని ప్రసాదిస్తాయి.

లోకవిద్య ప్రపంచంలో వున్న వస్తువుల గురించిన విషయాన్ని పరిచయం చేస్తుంది.

దీనికి భిన్నంగా, ఆత్మవిద్య వస్తువుల మూలాన్ని ఆవిష్కరించి, వ్యక్తిని సంపూర్ణ మానవుడిగా తీర్చిదిద్దుతుంది. విద్య వివేకాన్ని, విచక్షణను, సహజ ఆనందాన్ని, నిత్య తృప్తిని, మానవతను అనుగ్రహించగల దివ్యసాధనం.

సహజీవన సౌందర్యాన్ని, శీలనిర్మాణాన్ని, సహనాన్ని, ప్రజ్ఞను కలిగించి వ్యక్తిత్వ వికాసాన్ని కలిగించగల శక్తి విద్యకు మాత్రమే ఉన్నది. మానవుడు మానవుడుగా జీవించటానికి విద్యే ఆధారం.

కామ, క్రోధ, మోహ, లోభ, మద, మాత్సర్యాలను గమనించుకుని వాటి స్థానంలో సత్య, ధర్మ, శాంతి, ప్రేమ, అహింస, దయలను నింపుకోగల అవకాశం విద్య కల్పిస్తుంది.

నైతిక, ధార్మిక, ఆధ్యాత్మిక స్థితులను సాధించు కోవటానికి విద్యే ఆధారం. సత్యము నుండి ధర్మము, ధర్మము నుండి అర్థము, అర్థము నుండి కోరదగిన దానిని కోరి, పొందవలసిన దానిని పొందినపుడు ఆనందము, శాంతి కలిగి చివరకు పవిత్రమైన దివ్య ప్రేమ వైపు వ్యక్తిని విద్య నడిపిస్తుంది.

గతించిన కాలం నుండి స్ఫూర్తిని పొందాలి.

వర్తమానాన్ని స్పష్టంగా అనుభవించాలి.

భవిష్యత్తును స్వర్ణమయంగా తీర్చిదిద్దుకోవాలి. దీనికి విద్య తప్ప మరొక మార్గం లేదు.

మార్కులు మాత్రమే ఇచ్చే చదువు కాక, జీవితంలో రిమార్కు ఇవ్వని చదువును అభ్యసించాలి. విలువలను ఆచరించాలి. ఆకార మానవస్థితి నుంచి ఆచార మానవ స్థితిలోకి ప్రయాణం కొనసాగించాలి.

స్వీయ సంస్కరణకు ప్రతి వ్యక్తీ శ్రీకారం చుట్టాలి. స్వీయ లోపాలు ఎరగాలి. వాటిని సమూలంగా పెకలించాలి. అదే అసలు విద్య. అకుంఠిత దీక్షతో అచ్చ తెలివిని సంపాదించుకోవాలి.

విద్య వినయాన్ని ఇస్తుంది. ఇవ్వాలి. నిస్వార్థ సేవను విద్యే నేర్పుతుంది.

ఒక శాస్త్రం మీదనో, విషయం మీదనో అధికారం సంపాదించటం అంత కష్టం కాదు. తన మీద తనకు స్పష్టమైన అవగాహన, నియంత్రణ సాధించటమే కష్టం. దానికై విస్తృత గ్రంథ పఠనం, శ్రవణం, ధ్యాస, సజ్జన సాంగత్యం, మహాత్ముల సమాశ్రయం, నిశ్చిత భావం....

వంటి వాటికై నిరంతరం తపించాలి. ప్రతి విజయాన్ని సమాజపరం చేసి సమాజాభివృద్ధిలో పాలు పంచుకోవాలి.

మానవతా పరిమళంతో జీవితాన్ని స్పష్టంగా జీవించాలి.

జీవించటం ఎట్లాగో తెలుసుకోవాలంటే రామా యణం చేదవాలి.

నొప్పింపక, తానొవ్వక జీవితాన్ని సమతులంగా జీవించటం కోసం భారతం చదవాలి.

జీవిత పరమార్థం తెలుసుకోవాలంటే, భక్తి, జ్ఞాన, వైరాగ్య, తత్వ, ముక్తులను ఎరుకపరచే భాగవతం చదవాలి.

దేహభావం వలన కలిగే ప్రతి సందేహానికి సమాధానం కావాలంటే భగవద్గీత చదవాలి.

చదవటం తొలిదశ; ఆచరించటం మలిదశ; అనుభవించటం అసలు దశ.

ఆచరణకు నోచని చదువులన్నీ వ్యర్థమే.

అనుభవం తెలియని ప్రజ్ఞలన్నీ ఓటి కుండలే.

ఆచరించి, అనుభవించి, అనుభూతిని పొంది, విభూతి స్థాయికి చేరుకోవటమే విద్య అందించే పరమార్థం.

అతివేగంగా మారుతున్న సమకాలీన సమాజం ఈ విషయాన్ని గుర్తించి వర్తించకపోతే పరిణామాలు దుస్త రంగా ఉంటాయి. ఆ కారణంగా జాతి తన ఔన్నత్యాన్ని కోల్పోతుంది. ఎవరికి వారే ఈ పరిస్థితిని గమనించి ప్రవర్తించాలి.

తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థి కలిపితే ఒక అద్భుత కోణం.

వీరి మధ్య సమన్వయం లోపిస్తే వ్యసవ్థ పతనమౌతుంది.

తల్లితండ్రులు తమ బిడ్డ ఉత్తమ మానవుడు కావాలని కోరుకోవాలి. ఆశలకంటే ఆశయాలు గొప్పవని గుర్తించాలి. బాతురెక్కలతో ఆకాశంలోకెగిరే ప్రయత్నం చేయకూడదు. గగనంలోకి దూసుకుపోవాలంటే గరుడ పక్షి రెక్కలుండాలి. పరిమితిని ఎరిగి తమ బిడ్డలు సక్రమంగా ఎదిగేలా చూడాలి.

ఉపాధ్యాయుడు నిత్యవిద్యార్థి వలె ఉండాలి. జీవన విలువలను తన జీవన విధానం ద్వారా అచరించి బోధించాలి. అట్టివారే ఆచార్యులు. ఇక విద్యార్థి ఎలా ఉండాలో, ప్రహ్లాదుడి గురించి భాగవతం ఏమన్నదంటే,

తనయందు అఖిల భూతములయందు ఒక భంగి సమహితత్వంబున జరుగువాడు,

పెద్దల పొడగన్న, భృత్యుని కైవడి చేరి నమస్కృతుల్ సేయువాడు,

కన్నుదోయికి అన్యకాంతలడ్డంబైన మాతృభావము చేసి మరలువాడు,

తల్లిదండ్రుల భంగి ధర్మవత్సలతను దీనులను కావ చింతించువాడు,

*సఖులయెడ సోదర స్థితి జరుపువాడు,*
*దైవతములంచు గురువుల తలచువాడు,*
*లీలయందును బొంకులు లేనివాడు,*
*లలిత మర్యాదుడైన ప్రహ్లాదుడధిప!*

ప్రత్యేకించి వ్యాఖ్యానం అక్కరలేని పద్యమిది.

*భగవాన్ శ్రీ సత్యసాయిబాబా వారు.*
*అంతరంగముకన్న అధ్యాపకుడు లేదు,*
*అరయ కాలమె మీకు పరమ గురువు,*
*గ్రంథరాజమగును ప్రత్యక్షలోకమే,*

ఎవడు స్నేహితుండు? ఈశ్వరుండె! అంటారు.

భవిష్యత్తంతా యువతదే! విశ్వమంతా విద్యార్థిదే! అచ్చ తెలివి అనుగ్రహించే ఆనందంతో ప్రతి విద్యార్థి ప్రహ్లాదుడు కావాలి. అంటే సంపూర్ణమైన ఆనంద స్వరూపుడుగా వెలగాలి.

❋ ❋ ❋

# విద్యకు తొలిపూజ

– సామవేదం షణ్ముఖశర్మ

అనాదిగా మన దేశ సంస్కృతి జ్ఞానానికీ విద్యకీ ప్రథమ ప్రాధాన్యాన్ని ఇచ్చింది. మిగిలినవన్నీ వాటి తరవాతనే.

ఈ దేశం పేరే 'భా–రతం'.

'భా' అంటే కాంతి. అదే జ్ఞాన జ్యోతి. జ్ఞానంపై 'రతం' (ఆసక్తి, శ్రద్ధ) కలిగి ఉండడమే 'భారతీయత'.

భోగసంపాదనకన్నా, జ్ఞాన సంపద కలవారికే పూజార్హతనిచ్చారు. ఏ దేశంలో జ్ఞానం, మేధాశక్తి గౌరవం పొందుతాయో ఆ దేశం అన్ని విధాలా అభివృద్ధిని సాధిస్తుందని మన ప్రాచీన గ్రంథాలు చెబుతున్నాయి. విద్యను సంపాదించడం, తద్వారా వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుకోవడం – ఇదే జీవితానికి గొప్ప ప్రయోజనంగా భావించారు.

అఖండ భూమండలాన్ని ఏలి, భోగభాగ్యాలతో తూగే రాజన్యులు కూడా అన్ని అహంకారాలు వదలి – వినమ్రులై జ్ఞానుల్ని ఆశ్రయించిన కథలే మన గ్రంథాలలో గోచరిస్తాయి. అడవుల్లో భోగాలకు దూరంగా తపోనిష్ఠలో ఉన్న ఋషుల (విద్యానిధుల) చెంతకు అత్యంత వినయంగా చక్రవర్తులు చేరి నమస్కరించారు. జ్ఞానం నిరాడంబరంగా ఉన్నా, గౌరవంలో అగ్రస్థానం సంపద కన్నా జ్ఞానానికే. వినయంగా శిరసు వంగేది విద్యముందే!

విష్ణుపురాణంలో ఖాండిక్య, కేశిధ్వజుల ఇతివృత్తం గొప్ప సందేశాన్ని మన ముందు ఉంచుతుంది.

ఖాండిక్యుడు, కేశిధ్వజుడు ఇద్దరూ రాజులే. కేశిధ్వజుడు పరాక్రమంతో రాజ్యవిస్తరణ ధర్మంగా ఖాండిక్యుని ఓడించి శాంతియుతంగా విశాల సామ్రాజ్యాన్ని పాలించసాగాడు. ఖాండిక్యుడు తన కొద్ది పరివారంతో అరణ్యంలో నివసించసాగాడు. వైదిక కర్మలందు నిష్ఠ కలిగిన ఖాండిక్యుడు యజ్ఞ విద్యలలో, ధర్మశాస్త్రాలలో నిష్ణాతుడు. కేశిధ్వజుడు వేదాంత విద్యలో ప్రవీణుడు.

ఒకసారి రాజ్యక్షేమం కోసం ఒక దివ్యయజ్ఞాన్ని తలపెట్టాడు దేశిధ్వజుడు. యజ్ఞ మధ్యలో అనుకోని విధంగా పెద్ద విఘ్నం ఏర్పడింది. దానికి ప్రాయశ్చిత్తమూ, ప్రత్యామ్నాయమూ ఏమిటో రాజుకు తెలియదు. ఊహించని ఆ అవాంతర విషయంలో ఏం చేయాలో కొలువులోని మంత్రులకు, ధర్మశాస్త్ర వేత్తలకు సైతం పాలుపోలేదు.

కర్మకాండలో, ధర్మసూక్ష్మాలలో విద్యాధికుడైన ఖాండిక్యుడే సమర్థుడని తెలుసుకొని కేశిధ్వజుడు తగిన పరివారంతో అడవికి చేరుకొని ఖాండిక్యుని శరణు వేడాడు. తనను సంహరించడానికి వచ్చాడేమోనని ఖాండిక్యుడు కేశిధ్వజును ముందు సందేహించినా అతడి వినయమూ, అభ్యర్థనా గమనించి అతిథిగా ఆదరించాడు.

"ఖాండిక్యా! యజ్ఞ విషయంలో కలిగిన ధర్మ సందేహాన్ని నువ్వే తీర్చాలి" అని వినమ్రంగా అర్థించిన కేశిధ్వజునకు ఖాండిక్యుడు ధర్మసూక్ష్మాల్ని వివరించి పరిహారాన్ని సూచించాడు. విద్యా రహస్యాన్ని చెప్పేటప్పుడు నిష్కపటంగా శత్రుభావం లేకుండా వివరించాడు.

కేశిధ్వజుడు వినయంగా ఖాండిక్యుని నమస్కరించి తిరిగి రాజ్యానికి వచ్చి యజ్ఞం పూర్తిచేశాడు. యజ్ఞదీక్ష విరమించాక 'తన విజ్ఞానంతో నన్ను ఆదుకున్న ఖాండిక్యునికి నేనేమి ప్రత్యుపకారం చేయగలను...!' అని ఆలోచించి గొప్ప సంపదతో బలగంతో తిరిగి అడవికి వెళ్ళాడు కేశిధ్వజుడు.

అవసరం తీరాక నన్ను పరిమార్చడానికి తిరిగి ఈ రాజు వస్తున్నాడేమోనని ధనుస్సును సిద్ధం చేసుకున్నాడు ఖాండిక్యుడు. ఇది గమనించిన కేశిధ్వజుడు "రాజా! నేను నీకు హాని చేయడానికా రాలేదు. నీవు చేసిన ఉపకారానికి బదులుగా నీవేది కోరితే దానిని సమర్పించి నా కృతజ్ఞతను ప్రకటించుకోవాలని వచ్చాను" అన్నాడు మృదువుగా.

కృతజ్ఞత – ఆశించే గుణం కాదు. ఆచరించవలసిన ధర్మం. నిజానికి ఇది గొప్ప అవకాశం! కోల్పోయిన రాజ్యాన్నే గ్రహించే వీలు ఇది. కానీ ఉత్తమ క్షత్రియుడు (గురు) దక్షిణగా రాజ్యాన్ని స్వీకరించడు.

ధర్మోపదేశానికి బదులుగా అర్థకామాల్ని ఆర్జించడం నచ్చని ఖాండిక్యుడు "కేశిధ్వజా! నీవు వేదాంత విద్యలో నిష్ణాతుడవు. నేను కర్మకాండలో ప్రవీణుణ్ణి. నా ప్రావీణ్యం నీకు పనికి వచ్చింది. దానికి బదులగా నేను నీ నుంచి విద్యను అర్థిస్తున్నాను. వేదాంత విద్యను నాకు ఉపదేశించి నన్నూ ధన్యుణ్ణి చేయమ"ని కోరుకున్నాడు.

ఆమోదించిన కేశిధ్వజుడు ఖాండిక్యునకు వేదాంత విద్యను బోధించాడు. విద్యార్జనలో శత్రుత్వాన్ని కూడా లెక్కించని ఔన్నత్యం ఇద్దరిలోనూ కనిపిస్తుంది. రాజ ధర్మంగా ఎవరి శక్తి వారిదే అయినా, 'వంచన' లేకుండా గౌరవంతో పరస్పరం విద్యను అభ్యసించిన ఈ ధర్మాన్ని పరిశీలించండి. కృతజ్ఞత, విద్యా ప్రాధాన్యం ఇలాంటి ఎన్నో విలువలు ఈ కథలో ప్రస్ఫుటమవుతాయి.

విద్యకోసం ఎంత దూరమైనా వెళ్ళి ఎంత శ్రమనైనా పడి సముపార్జించే గొప్ప సంస్కృతిని మన సనాతన భారతావని బోధిస్తోంది.

కౌపీనం ధరించిన బ్రహ్మజ్ఞానిముందు, స్వర్ణకిరీటాది భూషణాలు ధరించిన మహారాజులే మోకరిల్లిన విలువల్ని మరువరాదు.






# సమాజంలో మార్పు-సంస్కృతి పరిరక్షణ

– *కె. అరవిందరావు* IPS (Retd)

సమాజంలో మార్పు అనేక కారణాలవల్ల వస్తుంది. ప్రాచీన సమాజంలో వేగవంతమైన మార్పులు లేవు. ఆధునిక సమాజంలో అతివేగంగా మార్పు గమనిస్తాం. సుమారు 4, 5 వేల ఏళ్ళ క్రితం మన ఋషులు, మునులు ప్రపంచ బంధాల్ని వదిలి అరణ్యాలలో ఉంటూ మనిషి తత్త్వాన్ని గూర్చి విచారణ చేసి కొన్ని గొప్ప ఆవిష్కరణలుచేశారు. అవే వేదాలు, ఉపనిషత్తులు. ఇతిహాసాల రూపంలో సమాజాన్ని చాలాకాలం నడిపాయి. తర్వాత చాలాకానికి కొత్త భావజాలం, బౌద్ధరూపంలో వచ్చింది. అంతవరకు వైదిక ధర్మంలో ఉన్న కర్మకాండపై తీవ్ర ప్రభావం చూపింది. బౌద్ధం వల్ల ప్రభావితులైన రాజులు బౌద్ధధర్మాన్ని వ్యాపింపచేసినా వైదిక ధర్మానికీ, బౌద్ధానికీ ఒకే సాంస్కృతిక పునాది కావున సమాజంలో శాంతి పూర్వంలాగే ఉంటూ వచ్చింది. కేవలం సిద్ధాంత స్థాయిలో భేదాలు. కాని వివిధ ధర్మాలవారు ఒకే సంస్కృతిలో భాగంగా జీవించారు. కాళిదాసు నాటకాలను పరిశీలిస్తే ఒకే రాజు ఆస్థానంలో విభిన్న ధర్మాల వాళ్ళు ఎలా వ్యవహరించేవారో, సమాజంలో ఎలా కలిసి వుండేవారో తెలుస్తుంది.

వేయి సంవత్సరాల క్రితం మన దేశంపై జరిగిన దండయాత్రలు మరొక విధమైన మార్పు తెచ్చాయి. ఒక సంస్కృతిని పూర్తిగా తుడిచిపెట్టి మరో సంస్కృతిని తేవడానికి జరిగిన ప్రయత్నం. ఇది హింసాయుతంగా కూడ జరిగింది. ఈ మార్పులో బౌద్ధం పూర్తిగా తుడిచి పెట్టుకుపోయింది. బౌద్ధ ధర్మం నశించడానికి హిందూ మతం కారణమని ఈనాటి వామ పక్షమేధావులు ఆరోపిస్తూ వచ్చారు. అది అసత్యమని అంబేద్కర్ తన ‘The Decline and Fall of Buddhism'' అనే వ్యాసంలో వివరించారు. దండయాత్రల సమయంలో బౌద్ధ, వైదిక సంస్కృతుల్ని రెండింటినీ నశింపజేయటానికి ప్రయత్నిం చారు. బౌద్ధ వాఙ్మయం అంతా గ్రంధస్థమై ఉండడం వల్ల బౌద్ధ విగ్రహాల్ని ధ్వంసం చేయాడం, వాళ్ళ దార్శనికుల్ని నిర్మూలించడంతో బౌద్ధం నశించింది. బౌద్ధ వాఙ్మయం గ్రంథస్థమయితే వైదిక వాఙ్మయం కంఠస్థ, అంతా శ్రుతి పరంపరలో నడిచిన సంస్కృతి ప్రతి ఇంట్లో వేదాభ్యాసం. ఎంతటి పాలకులైనా సమాజం మొత్తాన్ని నశింపచేయలేరు కావున వైదిక ధర్మం నిలదొక్కుకున్నది అని అంబేద్కర్ వివరించి కనువిప్పు కల్గించాడు.

బ్రిటిష్ వారికాలం వరకు మనదేశంపై ఎన్ని దండయాత్రలు జరిగినా, ఎన్ని ఒత్తిళ్ళు వచ్చినా రాజ్య వ్యవస్థలో మార్పు వచ్చిందే గాని సంస్కృతి కొంత బలహీనపడినా, కొంతవరకు అవిచ్ఛిన్నంగా నిలిచింది. అతికొద్దిమంది మేధావులు నవాబుల ఆస్థానాల్లో ఉద్యోగాలు పొందడం కోసం, స్వధర్మం వదిలినా చాలామంది దీన్ని రక్షిస్తూ వచ్చారు. వైదిక ధర్మ ప్రభావం పాలకుల్ని కూడ ప్రభావితం చేసింది. అక్బర్, దారాషకో వంటి ప్రముఖులు సంస్కృతాన్ని ఆచరించి నేర్చుకునే స్థితికి వచ్చారు.

బ్రిటిష్ వారి రాక వరకూ వైదిక ధర్మాన్ని కాపాడిన మేధావి వర్గం ఒక సారిగా బ్రిటిష్ ఆలోచనా విధానం పట్ల ఆకర్షితులయ్యారు. వైదిక సంస్కృతిలో ఉన్నవారంతా ఆనాటి బారిస్టర్లు, ఆ తర్వాత స్వతంత్రయోధులు, ఆంగ్ల భాషా, పండితులు కావడం జరిగింది. 100 ఏళ్ళ నాటి కన్యాశుల్కం, నాటకంలో అగ్ని హెూత్రావధాన్లు భార్య పట్టుపట్టి కొడుకుతో ఇంగ్లీషు చదువు చదివిస్తుంది. అది ఆనాటి సంఘంలో పరిస్థితి.

శ్రీ శంకరాచార్యులు భగవద్గీతా భాష్యప్రారంభంలో ఒక మాట వ్రాస్తారు? "గుణాధికై... గృహత... అనుష్ఠీయమానశ్చ ధర్మ! ప్రచయం గమిష్యతి" – అనగా గుణాధికులైన వారు ఒక ధర్మాన్ని ఆచరిస్తే అది లోకంలో ప్రచారం చెందుతుంది అని భావం. భగవానుడు అర్జునుడికి గీతాశాస్త్రం చెప్పడంలో ఉద్దేశం అదే.

ఈ వాక్యాన్ని అన్వయించి ఆంగ్లేయుల కాలంలో జరిగిన సామాజిక మార్పును పరిశీలించాలి. విద్యాధికులు అవివేకులు కారు. ఇది వరకు మొగలాయి సంస్కృతితో ప్రభావితం కానివారు పాశ్చాత్య సంస్కృతికి ఎగబడడం చూస్తే ఆ సంస్కృతిలో ఏదో లాభం కన్పించిందని అంగీకరించక తప్పదు. ఆంగ్ల భాషా జ్ఞానం వల్లనే అంతవరకు జాతీయస్థాయిలో బలహీనంగా ఉన్న జాతీయతాభావం దృఢమయింది. ఫ్రెంచి విప్లవం తర్వాత వచ్చిన ప్రజాస్వామిక భావజాలం యొక్క ప్రభావంతో మనవాళ్ళు బ్రిటిష్ పాలకులపై ఒత్తిడితేవడం, స్వాతంత్రం సాధించడం, ఇవన్నీ పాశ్చాత్య సంస్కృతి వల్ల జరిగిన లాభం.

అయితే ధర్మం, సంస్కృతి విషయంలో దీని ప్రభావం ఇందుకు విరుద్ధంగా ఉంది. రాజకీయంగా దేశం ఒకటయినా బ్రిటిష్ వారి పాలనా శైలి వల్ల సమాజం సాంస్కృతికంగా విడగొట్టబడింది. వేయి సంవత్సరాల క్రితం వచ్చిన పాలకుడు కేవలం ఆయుధ బలంతో దేశాన్ని పాలిస్తే ఆంగ్లేయులు ఆయుధం, కలం రెండింటినా తెలివిగా ఉపయోగించారు. 'Pen is mightier than the sword' అనేది ఆంగ్ల సిద్ధాంతం. అలాగే 'Devide and rule' అని వారి వ్యూహం. ప్రజల సంస్కృతి బలంగా ఉంటే సమాజం సంఘటితంగా ఉంటుంది. వీళ్ళను తమ భావజాలంలోకి మార్చాలి, తమ మత ప్రాబల్యాన్ని పెంచాలి అంటే ఇక్కడి ధర్మాన్ని, సంస్కృతిని అధ్యయనం చేసి, లొసులుగు చూపి, దాన్ని కించపరుస్తూ తమ సంస్కృతిని వ్యాపింపచేయాలి. ఇది ఆంగ్లేయుల వ్యూహం... ఆ విధంగా సమాజంలోని అనేక వర్గాలను విడగొట్టి వీరిని వైదిక ధర్మ వ్యతిరేకులుగా మార్చడం వారి వ్యూహంలో భాగం.

స్వాతంత్ర్యం తర్వాత కూడ పాశ్చాత్య భావజాలం అనేక రూపాల్లో ప్రభావం చూపుతుంది. ప్రపంచీకరణ నేపధ్యంలో భారతీయులు ముందడుగువేస్తూ ఆధునిక విద్యల్ని అభ్యసించాల్సిందే. ఆర్థికంగా ముందుకు రావాల్సిందే. కాని సాంస్కృతికంగా మాన వారసత్వానికి దూరమవుతూ వచ్చాం. మానవ సంబంధాలు, కుటుంబంలో వ్యక్తుల మధ్య సంబంధాలు, పెద్దల్ని గౌరవించడం, అతిధుల్ని గౌరవించడం, ఋజు ప్రవర్తన, ఇవన్నీ సంస్కృతిలో భాగాలే. రామాయణం పారాయణ చేయడానికి కారణం రాముడు విగ్రహవాన్ధర్మః', మూర్తీభవించిన ధర్మ స్వరూపుడు కావడం సామాజిక విలువలు మనకు తెలియకుండానే భర్తృహరి, సుమతి, వేమన శతకం ద్వారా, తిక్కన, పోతన మొ॥ వారి పద్యాలద్వారా మన అంతఃకరణలో ముద్ర వేసి నిలిచాయి. జీవితంలో మనిషి ఎలాంటి సంఘటనను ఎదుర్కోవ డానికైనా మానసిక బలాన్నిచ్చే విషయాలు సంస్కృతిలోనే ఉన్నాయి.

సంస్కృతి బలహీన పడడానికి అనేక కారణాలు. వైదిక ధర్మం, దానికి సంబంధించిన గ్రంథాలు ముఖ్యంగా ఒకే వర్ణం (బ్రాహ్మణ వర్ణం) వద్ద ఉండడంతోఈ వర్ణం వారే ఆంగ్ల సంస్కృతిని ప్రప్రథమంగా స్వీకరించడంతో ధర్మాన్ని అనుష్ఠించడానికి, అనుష్ఠింపచేయడానికి ఉద్దేశింపబడిన వ్యవస్థ దాదాపు నేల కూలింది. దీనికి ప్రత్యామ్నాయ వ్యవస్థ ఏర్పడలేదు. దీని ప్రభావం పట్టణ స్థాయి నుండి గ్రామస్థాయి వరకే చూడవచ్చు. గ్రామాల్లో ప్రజల ధార్మిక అవసరాలు తీర్చడానికి, వివిధ సంస్కారాలు అవసరమైనపుడు వాటిని చేయడానికీ ఒకే ఒక వ్యవస్థ బ్రాహ్మణుడు, వీళ్ళు మూకుమ్మడిగ వీరి ఉద్యోగాలు మాని (స్వధర్మం వదలి) ఇతర ఉద్యోగాల్లో చేరడం వల్ల అకస్మాత్తుగ ఒక ధార్మిక శూన్యత (Religious vaccum)

ఏర్పడింది. ఈ వర్గంవారు పట్టణాలకు, విదేశాలకు వలస వెళ్ళడం వల్ల గ్రామీణ సమాజంలో తీవ్రమార్పులు వస్తున్నాయి. సనాతన ధర్మంపై విచ్చల విడిగా దాడులు జరిగడం, వాటిని ఎదుర్కునే బుద్ధి బలం ఉన్నవాళ్ళు తగినంతమంది లేకపోవడమే.

ఏ సంస్కృతి అయినా కేవలం మతగ్రంథాల్లోనేకాక ఆయా భాషల్లోని సాహిత్యంలో కూడ ఉంటుంది. అనాదిగా భారతదేశాన్ని సంఘటిత పరచిన భాష సంస్కృతం. మనం రోజూ పూజ చేసేటప్పుడు 'గంగేచ యమునేచైవ' అని దేశంలోని నదులన్నింటినీ తలుస్తాము. 'భరత వర్షే భరతఖండే' అని అఖండ భారతదేశాన్ని తలుస్తాం. అలాగే అష్టాదశ శక్తి పీఠాలు, ద్వాదశ జ్యోతిర్లింగాలు, మొ॥ వాటిని దర్శించి కాశ్మీరం నుండి కన్యాకుమారి వరకు ఒకే సంస్కృతి అనుభవిస్తాం. ఆంగ్లేయులు వచ్చే వరకు ఈ దేశంలో సంస్కృతమే సంపర్క భాష (Link language ). ప్రాంతీయ భాషలు సంస్కృతం నుండి పరిపుష్టి పొంది ఆయా రాష్ట్రాల్లో ధర్మాన్ని నిలపడంలో తోడ్పడ్డాయి.

ఇప్పుడు సంస్కృతంతో పాటు ప్రాంతీయ భాషలు కూడా అంతరిస్తున్నాయి. సుమారు వంద సంవత్సరాల క్రితం ఆనాటి ధార్మికులు ఏర్పాటు చేసిన ఓరియంటల్ కళాశాలలు చాలా మూతపడ్డాయి. మిగిలిన కొన్ని మూత పడే స్థితిలో ఉన్నవి. మన పాలకుల హ్రస్వ దృష్టివల్ల కేవలం సైన్సుకు మాత్రం ప్రాధాన్యం, మానవ విలువలకు ప్రాధాన్యం లేకపోవడంతో ఈ భాషలు కళాశాలల్లో నామ మాత్రంగా మిగిలాయి. ఉన్న (సిలబస్) పాఠ్య ప్రణాళికలో సంస్కారాన్నివ్వ గలిగే అంశాలు కనపడవు. నన్నయ, తిక్కన, పోతన, పోతన రచనల్లోని రసవత్తరమైన ఘట్టాల్ని ఒక తరం వెనుక వారు చదువుకున్నారు. ఇప్పుడు మన ప్రజాస్వామ్య ఒత్తిళ్ళ కారణంగా గజేంద్రమోక్షం అనేది హిందూ భావజాలం, కృష్ణరాయబారం అనేది హిందు భావజాలం. కావున వీటిని చదవడానికి వీల్లేదు. సారహీనమైన పద్యాలు నమూనాలు సిలబస్‌లో కనిపిస్తాయి. భారతం, భాగవతం లాంటి గ్రంథాల గూర్చి ఈనాటి అధ్యాపకులకు కూడా తెలిసే అవకాశం తగ్గింది.

భాష వల్లే సంస్కృతి, దాని సరైన అవగాహన ఇన్నాళ్ళు మన సంస్కృతిలో భాగమైన పూజలు, వాటికి సంబంధించిన విషయాలు నేటి వారికి అర్థంలేని ఆచారాలుగా కనిపిస్తాయి. కారణం, వాటిని వివరించి చెప్పేవారు లేకపోవడం, దీనివల్ల యువతరం వీటిపట్ల ఉదాసీనంగా ఉండడం, లేదా విమర్శించడం చూస్తాం. యువతలో చాలామంది జిజ్ఞాస కలవాళ్ళున్నా వారికి విషయాన్ని అందించే వ్యవస్థ లేదు. ఇలాంటి వ్యవస్థలు నిర్మించడం లేదా బలహీనంగా ఉన్నవాటిని పటిష్ఠం చేయడం చాలా అవసరం.

గ్రామాల్లో ధార్మిక అవసరాలు (religious needs) తీర్చడానికి వ్యవస్థ లోపించడం వల్ల ఆ స్థానం భర్తీ చేయడానికి ప్రత్యామ్నాయ మార్గాలు ఆలోచించాలి. పూజా విధానాలు, స్మార్త మంత్రాలు ఇన్నాళ్ళు ఒక వర్గం వారు మాత్రమే అభ్యాసం చేయడంవల్ల మిగతా సమాజం అంతా వీటికి దూరమైంది. ఈ ధర్మం మనది అనే sense of ownership స్వామ్యభావం కనిపించదు. అందువల్లనే విమర్శలు వస్తున్నా సమాజం మొత్తం నిస్తేజంగా చూస్తూ ఉంటుంది. రామాయణంలో ఉన్న రాక్షసులందరూ దళితులు, మీరు అనాదిగా దళితుల్ని అణిచివేశారు అని ఒక నింద. భగవద్గీత ఉగ్రవాదాన్ని బోధించే గ్రంథం అని ఒక నింద, పురాణాలన్నీ బూతులని మరో నింద, ఇలా ఎన్ని నిందలు వచ్చినా వాటికి సమాధానాలివ్వక పోవడానికి కారణం మన మేధావి వర్గం వలసపోవడం, మిగతా సమాజానికి వీటి గూర్చి తెలియకపోవడం.

సమాజం సంఘటితంగా ఉండాలంటే గ్రామాల్లో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలి. పూజావిధానాలు మొదలైనవి అభిరుచి ఉన్న వాళ్ళందరికీ ఏవర్ణం వారైనా నేర్పాలి. ఏవర్ణంవారైనా అర్చకులుగా తయారు కావాలి.

తెలుగు భాష మాధ్యమంగా విద్యాబోధన చేస్తున్నా ఒకే ఒక సంస్థ సరస్వతి విద్యాపీఠం. దీని యాజమాన్యం క్రింద 400 పాఠశాలలు మన రాష్ట్రంలో ఉన్నాయి. భగవద్గీతను, సంస్కృతాన్ని, సంస్కృతినీ బోధిస్తున్న ఒకే ఒక సంస్థ ఇది. వీటికి ప్రభుత్వ సహాయం లేనందువల్ల వీటిలో అధ్యాపకులు నామమాత్రం జీతాలతో ఎంతో సేవాభావంతో పనిచేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో వేతనం సుమారు 35 వేల వరకు ఉండగా వీరు కేవలం 5 నుండి 8 వేల రూపాయల వేతనంతో అంకితభావంతో పనిచేస్తున్నారు. ఈ విద్యాసంస్థల్ని ఆదుకోవాల్సిన బాధ్యత మన సంస్కృతిపై గౌరవం ఉన్న మనందరిపై ఉంది. ఈ సంస్థ వివరాలు సరస్వతి విద్యాపీఠం వెబ్‌సైట్‌లో గమనించవచ్చు.

సంస్కృత భాషా ప్రచారానికి దేశస్థాయిలో ఏర్పడిన సంస్థ సంస్కృత భారతి. వీరు ఏ పీఠం, ఏ గురువులు చేయని కృషి చేస్తున్నారు. ఎలాంటి వేతనంలేకుండా జీవితాన్ని సంస్కృత ప్రచారానికై కేటాయించిన ఋషితుల్యులు వీరు. ఈ సంస్థను ఈ వ్యక్తుల్ని ఆదరించడం, ఆదుకోవడం, వీరిద్వారా సంస్కృత ప్రచారం చేయించడం మనందరి ధర్మం. వీరి వివరాలు samskrutabharati.orgలో చూడవచ్చు.

మార్పును నివారించలేం. మార్పుతోపాటు మనుగడ, మార్పుతోపాటు మన పరంపరను రక్షించుకోవడం, ఇవి ప్రస్తుత కర్తవ్యాలు.

పాఠకుల భావాల్ని ఈ క్రింది అడ్రస్సుకు పంపవచ్చు.


**కె. అరవిందరావు**

ప్లాట్ నెం.8, గురుకులమ్ లేన్,

సెక్రటేరియెట్ కాలనీ,

పుప్పాలగూడ,

హైదరాబాద్ – 500 089



*With Best Compliments from*

# G.S.MADHAVA RAO & CO

## CHARTERED ACCOUNTANTS

**BRANCHES**

Warangal : M.G.Road. Ph: 0870-2565872, Cell : 93901 00918

Karimnagar : 385, Ganesh Nagar. Ph : 0878-2243222, Cell : 98481 23163

manchariyal : 11-36, Mancharil Club. Ph : 252036, 253310, Cell : 93931 23163

Nizamabad : 5-7-2, Opp.NGO Home. Ph : o8462-229438, Cell : 98480 71008

**F.5 & 7, Hyderabad Business Centre, Hyderguda, Hyd - 29**

**Ph: 040 - 23 23 75 11, 30 28 27 27,26,25,24,23**

**E-mail: madhavarao_ca@Yahoo.co.in**

# శ్రీ మాత్రే నమః

***– డా ॥ అక్కిరాజు సుందర రామకృష్ణ,*** పి. హెచ్.డి.
*ప్రముఖ కవి–నటుడు–గాయకుడు, హైదరాబాద్*

**"వే**దవ్యాస విజ్ఞాన వారధి" – ఎంతమంచి పేరు. అసలు, సృష్టిలోనే, ముఖ్యంగా వాఙ్మయ సృష్టిలో వేద వ్యాసుడికి ఉన్న స్థానం పదిమందికీ తెలిసిందే! అటువంటి వ్యాసుణ్ణి ఆదర్శంగా తీసుకుని ఈ సంస్థ కొనసాగిస్తున్న అత్యుత్తమ సేవాకార్యక్రమాలు ఎంతైనా ప్రశంసనీయం. అర్హులైనటువంటి వ్యక్తులకు, ఆర్థిక సహాయాన్ని కల్పిస్తూ, వారి వారి జీవిత ధ్యేయాలను పండిస్తున్న మహోన్నతమైన సంస్థ యిది. ఈ సంస్థలో సభ్యులైన ప్రతి ఒక్కరితో నాకు అంతో యింతో సంబంధ బాంధవ్యాలున్నాయి. జె.వి. రావుగారి లాంటి సనాతన ధర్మ చింతనా పరాయణులైన వ్యక్తిని నేను గత 20 సం॥లుగా ఎరుగుదును. నిజంగానే ఆయన అనేక సంస్థలకు తలలోని నాల్కవంటివాడే! దేశ విదేశాలలో కూడా చదువుకుంటున్న విద్యార్థులకు, ఈ సంస్థ అర్హతను బట్టి, అవసరాన్ని బట్టి సహాయం చేస్తున్నది. అంతేగాక, సంగీతం, గణితం, శాస్త్రవిజ్ఞానం, న్యాయరంగం, క్రీడారంగం మొదలైన అనేక శాఖలకు సంబంధించిన మహనీయులకు, వర్ధిష్ణువులకు సాయం చేయడానికి ముందుకు వస్తున్న సంస్థ. వైద్య సహాయం అందించడానికి ఒక ప్రత్యేక నిధిని కూడా వీళ్ళు ఏర్పాటు చేసుకోవడం గమనించతగ్గ విషయం.

జీవిత పరమార్థాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకుంటే, నిజానికి సమాజం ఇలా ఉండదు. అన్నిటికీ స్వార్థమే మూలం అన్న సంగతి అనాది నుంచీ అందరూ చెబుతూనే ఉన్నారు. జీవితాన్ని చరితార్థం చేసుకోవాలంటే సత్యాన్ని దర్శించాలి. సత్యాన్ని దర్శించాలంటే భక్తి మార్గాన్ని అనుసరించాలి. భక్తి గలగాలంటే సద్గురు ప్రాప్తి గూడా కలగాలి. 'భక్తి'కి ఎంతో మంది ఎన్నో నిర్వచనాలు ఇచ్చినా, ఎన్నో గొప్ప గొప్ప భాష్యాలు వ్రాసినా, మనస్సును నిలుపలేకపోతే, వాడు భక్తుడు కాలేడు. మోక్షాన్ని పొందలేడు. శాస్త్రాలు చదివినంత మాత్రాన లాభంలేదు. నిజానికి అవి మనల్ని 'వేమన' చెప్పినట్లు మరింత తికమక పెడతాయి. భ్రమలలోనికి తోసేస్తాయి, కాబట్టి దేన్నయినా నిదానంగా ఆలోచించాలి. నిగ్గుదేలాలంటే మనసుకు పని బెడుతూనే ఉండాలి. "అనగ అనగ రాగమతిశయిల్లుచు నుండు"అని అన్నట్లు, ఒక మార్గాన్ని చేరుకోవాలంటే మానవుడు నిజంగానే మంచి సాధకుడు కావాలి. 'మనసును' దైవంపై నిలపడం ఎంత కష్టమో త్యాగయ్య చెప్పాడు, అన్నమయ్య చెప్పాడు. వేమయ్య చెప్పాడు "మారద వెంకయ్య"గూడా చెప్పాడు. అందరికన్నా అందంగా "దేవకీ నందనా" శతకకర్త చెప్పాడు –

**తినదే చెట్టున ఆకు మేక, గుహగొందింబాము నిద్రింపదే?**
**వనవాసంబున పక్షులున్ మృగములున్ వర్తింపవే–నీటిలో**
**మునకల్ వేయవె మత్స్య కచ్ఛపములున్–మోక్షార్థమౌముక్తికిన**
**"మనసే మూలము" నీదు భక్తులకు–కృష్ణా దేవకీనందనా!**

రాను రాను సమాజంలో విపరీత ధోరణులు ప్రబలుతున్న ఈ కాలంలో సజ్జన సాంగత్యం, పరోపకార భావం, కళానురక్తి, దాతృత్వ భావాలను వాటి ప్రాశస్త్యాన్ని నలుదిశలా వ్యాపింపచేస్తూ సన్మార్గంలోకి ప్రతి ఒక్కరినీ తీసుకు రావడానికి యత్నిస్తున్న ఈ సంస్థను అందరూ అభినందించక తప్పదు. వ్యాపార దృష్ట్యా కాకుండా సేవాభావంతో ఈ సంస్థవారు నిర్వహిస్తున్న కార్యక్రమాలు ప్రశంసనీయం. నాది మరో సూచన గూడా ఉంది. నెలకో, రెండు నెలలకో లేక కనీసం మూడు నెలలకో విద్యార్థులకు సాహిత్య సంబంధమైన వక్తృత్వపు పోటీలు, పద్యపతక

కార్యక్రమాలు, సందేశాత్మకమైన నాటక నాటిక ప్రదర్శనలు ఏర్పాటు చేస్తే బావుంటుంది. తెలుగు సంస్కృతి అంతా, నిజంగా చెప్పాలంటే మన కావ్యాలలో, ప్రబంధాలలో, శతకాలలో, నాటకాలలోనే నిక్షిప్తమై ఉంది. ఈ తరంలో ఇవన్నీ మృగ్యమైనాయి. ఈ సంస్థ, ఇటువంటి పనులకు కూడా పూనుకుంటే రాబోయేతరానికి అద్భుతమైన పునాదిని వేసిన వాళ్ళవుతారు.

పెట్టక కీర్తిరాదు, వెరపింపక పిన్నకు బుద్ధిరాదు, తా తిట్టకవాజు లేదు, కడు ధీరతవైరుల సంగరంబునన్ ముట్టక భూమిలేదు, తగు పుత్రుడుపుట్టక ముక్తిలేదు మా పట్టపు రాజుకైన యిది పద్ధతి – పెమ్మయసింగధీమణీ!

ఎవడో ఈ పెమ్మయ సింగధీమణి, వాణ్ణి గురించి మది శతకమేవచ్చిందంటే వాడెంత గొప్పవాడై యుండాలి. ఇటువంటి పద్యాలు, మనస్సుకు పదును బెట్టే శతకాలు మన సాహిత్యంలో కొల్లలు. అలాగే 'నాటక' పద్యాలు– ఇవన్నీ పిల్లల చేత ధారణ చేయిస్తే భాష నిలబడుతుంది. సంస్కృతి నిలబడుతుంది. తెలుగుజాతిని నిలుస్తుంది. ప్రతి మానవుడు జ్ఞాన సముపార్జన కోసం ప్రయత్నించాలి. పెద్దలు చెప్పినట్లు–

*కురుతే గంగా సాగరగమనం*
*వ్రత పరిపాలన మథ వాదానాం*
*జ్ఞాన విహీనః సర్వ మతేన*
*ముక్తిం నభజతి జన్మ శతేనా!*

గంగలో స్నానం చేసినా, ఎన్ని వ్రతాలు, ఎన్ని దానాలు చేసినా జ్ఞానవంతుడు కాకపోతే నూరు జన్మలెత్తినా విముక్తిని పొందలేదు. ఇది నిజం. మన జాతి ధర్మాన్ని, నాగరికతను, సంస్కృతిని కాపాడుకోలేకపోతే, ఎన్ని వున్నా దండుగే! సత్యపథం వైపుకు ఉత్సుకతను కలిగిస్తున్న ఈ సంస్థను ప్రతి ఒక్కరూ ఆదరించాలి. చేదోడు వాదోడుగా నిలబడాలి. సత్కార్యాచరణను గూర్చి ఆది శంకరుడి శ్లోకం గుర్తుంచు కోవాలి–

త్వరితం కింకర్తవ్యం విదుషాం? సంసార సంతతి చ్ఛేదః
కిం మోక్షతతో రోర్బీజం? సమ్యగ్ జ్ఞానం క్రియాసిద్ధం

**– ప్రశ్నోత్తరమాలిక –**

ప్రశ్న : విద్వాంసులు త్వరగాజేయదగినదేది?

సమాధానం : జనన మరణ పరంపరగా కొనసాగు సంసారమును ఛేదించుట–

ప్రశ్న : మోక్షమను వృక్షమునకు బీజమేది

సమాధానం : సత్కార్యాచరణము వలన ఏర్పడిన బ్రహ్మజ్ఞానం.

కాబట్టి 'సత్కార్యాచరణ'కు పూనుకున్న వారెవరైనా మోక్షానికి అర్హులే! ఆ సత్కార్యాలు గూడా ఎప్పుడో చేయ వచ్చులే అని అనుకోకుండా శరీరంలో ఓపిక ఉన్నప్పుడే చేయడానికి పూనుకుంటే మంచిది, నిజానికి, తర్వాత శక్తి గూడా ఉడిగిపోతుంది. 'ధూర్జటి' గుర్తుకు వస్తున్నాడు. ఎంతైనా గొప్ప అనుభవజ్ఞుడు గదా!

**దంతం బుల్ పడనప్పుడే, తనువుండందారూఢి మున్నప్పుడే**
**కాంతా సంఘమురోయనప్పుడే, జరాక్రాంతంబు గానప్పుడే**
**వింతల్ మేనచరించనప్పుడె, కురుల్ వెల్వెల్లగానప్పుడే**
**చింతింపనన్వలెననీ పదాబ్జము లిటుల్–శ్రీ కాళహస్తీశ్వరా!**

అన్న మాటలు పరమసత్యాలు. అంతేగాదు శివంకరం, శుభంకరంగూడా!

'శుభం భూయాత్'

***

# శ్వేతాశ్వతరోపనిషత్తు

**వివరణ**

**- శ్రీ సన్నిధానం సుదర్శనశర్మ**

*ఏకో దేవస్సర్వభూతేషు గూఢస్సర్వవ్యాపీ సర్వభూతాన్తరాత్మా!*
*కర్మాధ్యక్షస్సర్వభూతాధివాసస్సాక్షీ చేతా కేవలో నిర్గుణశ్చ* ॥ (VI.11)

**ప**దవిభాగము ఏక, దేవ, సర్వభూతేషు, గూఢ, సర్వవ్యాపీ, సర్వభూతాన్తరాత్మా, కర్మాధ్యక్ష, సర్వభూతాధివాస, సాక్షీ, చేతా, కేవలం, నిర్గుణ, చ!

అన్వయము సర్వభూతేషు గూఢ. సర్వవ్యాపీ సర్వభూతాన్తరాత్మా కర్మాధ్యక్షరి, సర్వభూతాధివాస, సాక్షీ, చేతా, కేవల, నిర్గుణశ్చ దేవ ఏక।

**ప్రతిపదార్థము**

| | |
|---|---|
| సర్వభూతేషు | సమస్తప్రాణులయందు |
| గూఢ | దాగియున్నట్టివాడు |
| సర్వవ్యాపీ | సమస్తమును వ్యాపించి (ఆవరించి) యున్నవాడు |
| సర్వభూతాన్తరాత్మా | సర్వభూతములను తనయందు కలిగిన వాడు లేదా సమస్తప్రాణులకు ఆన్త తార్మతగా భాసించువాడు |
